క్లుప్తంగా

ప్రజాకవి కాళోజీకి నివాళి



వెంకటాపురం(కె) : మండల కేంద్రంలో మహాత్మ చైతన్య వేదిక ఆధ్వర్యంలో శనివారం ప్రజాకవి కాళోజీ జయంతి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి వేదిక అధ్యక్షుడు చిడెం రవికుమార్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రజలను చైతన్యవంతం చేయడంలో కాళోజీ ఎనలేని సాహితీ సేవ అందించారని కొని యాడారు. కాళోజీ నారాయణరావు స్ఫూర్తిని కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్, వికాష్, ఏడుకొండలు, శివారెడ్డి, వినోద్, గంగా భవానీ పాల్గొన్నారు.

పల్లెల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం



వాజేడు : మండలంలోని గుమ్మడిదొడ్డి, ప్రగళ్ల పల్లి గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను శనివారం ముమ్మరం చేశారు. ఆ రెండు పంచాయతీల్లోని గ్రామాల్లో మురుగు నీరు నిల్వకుండా కాల్వలు శుభ్రం చేశారు. నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ వేశారు. బావుల్లో, చేతి పంపుల్లో బ్లీచింగ్ పౌడర్ కలిపిన నీటిని పోశారు. రహదారుల వెంట, జనావాసాల్లో, పాఠశాలల ఆవరణలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించారు. నీటి గుంతల్లో టీమోపాస్ మందును పిచికారీ చేశారు. గడ్డి పెరిగిన ప్రాంతాల్లో గడ్డి మందు కొట్టారు.

ఆర్థికసాయం



వాజేడు : రోడ్డు ప్రమాదంలో వెన్నెముక దెబ్బతిని మంచానికి పరిమితమైన మండలం లోని బొల్లారం గ్రామానికి చెందిన శ్యామల శ్రీకాంత్‌కు విజయవాడకు చెందిన వైద్యులు ప్రవీణ, రాజీవ పంపించిన రూ.20 వేల ఆర్థిక సాయాన్ని బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. శ్రీకాంత్ 2018లో ప్రమాదానికి గురై మంచానికి పరిమితం కాగా అతడి ఆలనాపాలనా చూసుకునే తల్లిదండ్రులు సైతం చనిపోవడం తో శ్రీకాంత్ పోషణ, వైద్య భారంగా మారింది. ఈ అయిన విషయం తెలుసుకుని బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ నిర్వాహకులైన శ్యామల రవివర్మ, కణితి రాజులకు వైద్యులు ప్రవీణ, రాజీవ రూ.20 వేలు అందించారు. ఈ డబ్బును రవివర్మ, రాజు శ్రీకాంత్‌కు శనివారం అందజేశారు.

నేడు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడి పర్యటన

ఏటూరునాగారం : జిల్లాలో నేడు (ఆదివారం) బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీన ర్సింహారావు పర్యటించనున్నట్టు ఆ పార్టీ మం డల అధ్యక్షుడు సునీల్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ముఖ్యనాయకు లు, కార్యకర్తలతో సమావేశమౌతారని పేర్కొ న్నారు. నాయకులు, కార్యకర్తలు అందుబాటు లో ఉండాలని కోరారు.

వాహనాల తనిఖీ

మహదేవపూర్: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బొమ్మపూర్ క్రాస్ వద్ద శనివారం సీఐ కిరణ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేప ట్టారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్సైరాజ్‌కుమార్, కానిస్టేబుల్స్ ధనుంజయ్, అన్వేష్, అరుణ్, తిరుపతి, పాల్గొన్నారు.

సన్మానం



మహదేవపూర్ : బీఆర్‌ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత తొలిసారిగా మండలానికి వచ్చిన సందర్భంగా పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధును శనివారం నాయకులు సన్మానిం చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లిం గంపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన నాయ కుడు జక్కు రాకేష్, కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత, సర్పంచ్ శ్రీపతి బాపు, మహిళ అధ్యక్షురాలు కేదారి గీతబాయి, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ కుంభం పద్మ, సినియర్ నాయకులు అన్కారి ప్రకాశ్, మనోహర్, అలీమ్, తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవడంలో విఫలం

- ములుగు ఎమ్మెల్యే సీతక్క



వరద బాధితులకు సరుకులు అందిస్తున్న ఎమ్మెల్యే సీతక్క, తదితరులు

ములుగు రూరల్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లలోని సామగ్రి, పంటలు నష్టపోయిన వరద బాధితులను ఆదుకోవడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని ములుగు ఎమ్మెల్యే సీతక్క విమర్శించారు. గోవిందరావుపేట మండలంలోని సోమల్లగడ్డ, లక్ష్మీపురం, రంగాపూర్ గ్రామాల్లోని వరద బాధితులకు నెస్లేల, జేసీఐ స్వచ్ఛంద సంస్థల సహకారంతో శనివారం ఆమె సరుకులు, ఇతర చేయూత అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో పలువురు ఇండ్లు, సామగ్రి, తదితరాలు నష్టపోయినట్టు తెలిపారు. అయినప్పటికీ వరద బాధితులకు సాయం అందించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వరదలతో నష్టపోయిన ప్రజలకు, పంటలు దెబ్బతిన్న రైతులకు వెంటనే పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో బాధితులను ఆదుకునే దిశగా అధికార యంత్రాంగం చొరవ చూపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలం దరికీ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సీతారాం నాయక్, ఎల్లారెడ్డి, సుధాకర్, శ్రీకాంత్, సోమయ్య, జనార్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో అండగా నిలవండి

వెంకటాపురం (కె) : రానున్న ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థికి భద్రాచలం నియోజకవర్గ ప్రజలు అండగా నిలవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి కోరారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ మాత్రమే నిరంతరం ప్రజల పక్షాన సమస్యల పరిష్కారానికి పోరాడు తోందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ మతోన్మా దంతో పబ్బం గడుపుతుండగా రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి మోసపూరిత పాలన సాగిస్తోందని విమర్శించారు. సీపీఎం మాత్రమే నిత్యం ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందని తెలిపారు. పార్టీని రానున్న ఎన్నికల్లో ఆదరిస్తే నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయొచ్చని చెప్పారు. సమావేశంలో నాయకులు వంకా రాములు, కుమ్మరి శ్రీను, చిట్టెం ఆదినారాయణ, గ్యానం వాసు, సత్యం, రాంబాబు, శ్రీను, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

ఆదివాసీలకు అసైన్డ్ భూములు ఇవ్వాలి

వెంకటాపురం (కె) : మండలంలోని దానవాయిపేట గ్రామంలోని అసైన్డ్ భూములను తక్షణమే సర్వే చేసి ఆదివాసీలకు ఇవ్వాలని ఆదివాసీ నాయకుడు పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఆ గ్రామంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, ఇతర అన్ని రంగాల్లోనూ ఆదివాసీలు తీవ్ర వెనుకబాటుకు గురౌతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. ఆదివాసీ చట్టాల అమలు కోసం సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీ ఏర్పాటు చేయాలని, ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఆదివాసీల సాగులో ఉన్న భూములకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు నర్సింహారావు, బుల్లి, సత్తెమ్మ, నారాయణ, సమ్మక్క, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పూనెం సాయి

ఇసుక లారీలతో దెబ్బతింటున్న రోడ్లు

చిట్యాల: టేకుమట్ల మండలంలోని ఇసుక క్వారీ నుంచి చిట్యాల మండల కేంద్రం మీదుగా వంద లాది ఇసుక లారీలు పరకాల వైపు పోవడం మూ లంగా తారు రోడ్డు మొత్తం అధ్వానంగా తయారైం దని దీంతో ప్రయాణికులు అనేక అవస్థలు పడుతు న్నారని సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లా డుతూ.. పరకాల నుంచి వచ్చే బస్సులు రోడ్డు సౌక ర్యం సరిగా లేక పోవడంతో దిగబడి పోతున్నాయని అన్నారు. అలాగే ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయా ణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలి పారు. ఎమ్మెల్యే ప్రజలు పడుతున్న పరిస్థితిని గమ నించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాని కోరారు.

కాటారం: ఇసుక లారీల రాకపోకలతో ధ్వంసమైన కాటారం మీదుగా భూపాలపల్లి, హనుమకొండ వెళ్తున్న జాతీయ రహదారి 353(సీ)కి వెంటనే మర మ్మతులు చేపట్టాలని ప్రజా సంఘాల నాయకులు పీక కిరణ్, అక్కల బాపు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ధ్వంసమైన రహ దారిని శనివారం వారు పరిశీలించి అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం నుంచి హనుమకొండ, మంథని వైపుగా నిత్యం అధికలోడ్‌తో ఇసుక లారీలు వెళ్తుండటంతో ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపించారు. రహదారులు పూర్తిగా కుంగిపోవడం తో ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి పడిపోయి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని పేర్కొ న్నారు. ఇసుక దందా కారణంగా కోట్లాది రూపా యలతో నిర్మించిన రోడ్లు ఛిద్రం అయిపోతున్న ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇసుక క్వారీల లైసెన్స్‌లు రద్దు చేసి ఇసుక రవాణాను అరికట్టాలని తెలిపారు. రహ దారులకు తక్షణమే మరమ్మతు చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు మంథెన రాజబాబు, జాడి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



జాతీయ రహదారిని చూపిస్తున్న నాయకులు

రహదారి మరమ్మతు చేయించాలి

మొగుళ్లపల్లి: వరదలతో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతు చేయించాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ధ్వంసమైన రహదారు లను కాంగ్రెస్ నాయకులు శనివారం పరిశీలిం చారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ.. మండలంలోని ములకలపల్లి-కొర్కిశాల, మొగుళ్లపల్లి-చిట్యాల మండలం నవాబుపేట గ్రామాల మధ్య భూపాలపల్లికి వెళ్లే ప్రధాన రోడ్లు, పెద్దవాగు బ్రిడ్జి సమీపంలో రివీట్ మెంట్ వరదల తో తెగి 40 రోజులు దాటిన మరమ్మతు పనులకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం తో నిండు ప్రాణాలు యాక్సిడెంట్ రూపంలో పోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సం బంధిత అధికారులు ప్రమాద నివారణ చర్యలు చేపట్టి రోడ్లపై ప్రయాణించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే సహాయక చర్య లు చేపట్టేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు క్యాతరాజు రమేష్, మల్సాని రాజేశ్వర్ రావు, పడిదల ప్రకాశ్ రావు, నీరటి మహేందర్ పాల్గొన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

భూపాలపల్లి రూరల్: కేంద్రంలో, రాష్ట్రంలో రాను న్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పార్టీ జిల్లా కార్యాయంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి సత్యనారాయ ణరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాసీంపల్లి నుంచి బీజేపీ అర్బన్ మెర్సా అధ్యక్షురాలు కడారి మాలతి, ఫకీర్ గడ్డ నుంచి జంబోజు పద్మావతి, అంగిడి వసుమతి, రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ వార్డు సభ్యులు ఇండ్ల శశిధర్, పాలడు గుల రజిత-స్వామి ఉన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సత్యనారాయణరావు

‘ఎమ్మెల్యే సీతక్కపై ఆరోపణలు హాస్యాస్పదం’

ములుగు : ఎమ్మెల్యే సీతక్కపై బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు మల్క రమేష్ ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొమ్మకంటి రమేష్ ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. నిత్యం ప్రజల్లో ఉం టూ ఐరన్‌లేడీగా గుర్తింపు పొందిన ములుగు ఎమ్మెల్యే సీతక్కను విమర్శించే స్థాయి రమేష్ లేదని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే రమేష్‌కు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ఆ పార్టీ నాయకుడు ప్రతిపక్ష కాంగ్రెస్ ఎమ్మెల్యేను అభివృద్ధిపై విమర్శలు చేయడం అవగాహనా రాహిత్యానికి నిదర్శనమ న్నారు. స్వార్థ ప్రయోజనాలకోసం సీతక్కపై ఆరోప ణలు చేయడం సరికాదని స్పష్టం చేశారు.

గుడుంబా స్థావరాలపై దాడి



వెంకటాపురం (ఎం) : మండలంలోని పాపయ్యప ల్లిలోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు శనివారం దాడి చేశారు. సుమారు 80 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆ శాఖ సీఐ సుధీర్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ నిషేధిత గుడుంబా, ఇతరత్రా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్ప వని స్పష్టం చేశారు. దాడుల్లో వెంకటాపురం ఎస్సై తాజొద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



ఏటూరునాగారం : మండల కేంద్రం నుంచి చిన్నబోయినపల్లి గ్రామానికి వెళ్లే దారిలోని జాతీయ దహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం లో వాజేడు మండల కేం ద్రానికి చెందిన పూనెం శ్రీనివాస్ తీవ్ర గాయాల పాలయ్యాడు. శ్రీనివాస్ తన ద్విచక్ర వాహనంపై తాడ్వాయి నుంచి ఏటూరునాగారం వైపు వస్తుండ గా హన్మకొండ వైపు వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ గాయపడగా స్థానికులు ఆయన్ను ఏటూరునాగారం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం శ్రీనివాస్ పరిస్థితి నిలకడగా ఉందని కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు.

ఆలయంలో భజన

కాటారం: శ్రావణమాసాన్ని పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఎక్కాం భజన కార్య క్రమం నిర్వహించారు. హనుమాన్ చాలీసా, దం డకం పారాయణంతో పాటు భక్తి పాటలు పాడారు. అంతకముందు ఆలయ పురోహితులు నిఖిల్‌శాస్త్రి స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మద్ది నవీన్, అధ్యక్షుడు చీర్ల శ్రావణ్, సభ్యులు అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుపై నిరసన

ఏటూరునాగారం : టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ టీటీడీపీ ఆధ్వర్యంలో స్థానికంగా శనివారం నిరసన తెలిపారు. టీటీడీపీ రాష్ట్ర రైతు కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్ర నాయకుడు నాయుడు, మం డల అధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లి శివారు కలికోట గ్రామానికి చెందిన కొలాని అశోక్ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో బాధిత కుటుంబాన్ని తెలం గాణ నిర్మాణ పార్టీ 7200 తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షుడు రవిపటేల్ పరామర్శించి 25 కిలోల బియ్యా న్ని అందజేశారు. ఆయన వెంట జిల్లా, మండల నాయకులు గండు కరుణాక ర్, విష్ణు, పుప్పాల శ్రీను, పిట్టల వెంకటేష్, వర్ధన్, అఖిల్, అక్షయ్, నాగరాజు, సారయ్య, సదయ్య, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



బియ్యం అందజేస్తున్న నాయకులు

పరిహారం చెల్లించకుండా నిర్లక్ష్యం

- బాధిత రైతుల నిరసన



నిరసన తెలుపుతున్న రైతులు

వెంకటాపురం (ఎం) : భూములు కోల్పోయిన తమకు పరిహారం చెల్లింపులో ప్రభుత్వం, అధికారు లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ రామప్ప ఆలయ పరిసరాల్లో బాధిత రైతులు శనివారం నిర సన తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లా డారు. మండలంలోని పాలంపేట శివారులోని రామప్ప తూర్పు ముఖద్వారం నుంచి పడమటి ద్వారానికి లింక్ కలుపుతూ రోడ్డు నిర్మించిన క్రమం లో తాము వ్యవసాయ భూములను కోల్పోయినట్టు తెలిపారు. పరిహారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రపంచ ఖ్యాతి పొందిన రామప్ప ఆలయానికి వచ్చే పర్యా టకుల కోసం వేసిన రోడ్డులో తాము భూములు కోల్పోయినా ప్రభుత్వం, అధికారులు పరిహారం చెల్లించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభు త్వం, సంబంధిత శాఖల అధికారులు స్పందించి వెంటనే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

మొక్కజొన్నకు నష్టం.. అప్పుల పాలయ్యాం

వాజేడు : ఓ కంపెనీ ఆర్గనైజర్ మాటలతో తాము భారీగా మొక్కజొన్న పంట నష్టపోయి అప్పుల పాలైనట్టు మండలానికి చెందిన రైతులు కారం వెంకన్న, రాణిమేకల రాంబాబు, పెనుమళ్ల వెంకటరెడ్డి, తదితరులు తెలిపారు. తమకు ఆ కంపెనీ నుంచి పరిహారం ఇప్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బాధిత విలేకరులు శనివారం మీడియా ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. మండలంలోని సుమారు 200 ఎకరాల్లో 40 మంది రైతులు మొక్కజొన్న పంట వేసినట్టు తెలిపారు. ఓ కంపెనీ ప్రతినిధులు సభలు, సమావేశాలు నిర్వహించగా మండలానికి చెందిన ఆ కంపెనీ ఆర్గనైజర్ ఎకరానికి 4 టన్నుల దిగుబడి, రూ.1.16 లక్షల ఆదాయం వస్తుందని నమ్మించి మోసం చేశారని వాపోయారు. వాస్తవంగా ఎకరానికి 1 నుంచి రెండు క్వింటాళ్ల మాత్రమే దిగుబడి వచ్చి తాము భారీగా అప్పుల పాలయ్యామన్నారు. మొక్క జొన్న పంట సాగుతో లాభాలు రాకపోగా ఎకరానికి రూ.60 వేల నష్టం వాటిల్లిందని చెప్పారు. కౌలు డబ్బులు, పెట్టుబడి కోసం చేసిన అప్పులతో మానసిక వేదనకు గురౌతున్నట్టు తెలిపారు. కౌలు రైతుల, పెట్టుబడి ఇచ్చిన వాళ్ల నుంచి ఒత్తిడి పెరుగుతోందని ఆందోళన వెలిబుచ్చారు. ఇదే విషయంపై పోలీసు లకు ఫిర్యాదు చేశామన్నారు. ఏఎస్పీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని పోలీసులు చెప్పినట్టు తెలిపారు. సదరు కంపెనీ మోసంపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి తమకు పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.



మీడియాతో మాట్లాడుతున్న బాధిత రైతులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

మంగపేట : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యా ధికారి నిఖిల్‌కుమార్ కోరారు. మండలంలోని రామచంద్రునిపేటలో శనివారం ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సంపత్‌తో వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పరి సరాలను పరిశీలిస్తూ ప్రజల ఆరోగ్యంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ నిఖిల్‌కుమార్ మాట్లాడారు. దోమలు, ఈగల కారణంగా గ్రామా ల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంద న్నారు. గ్రామాల్లో కొద్ది రోజులుగా జ్వరాలు ప్రబలుతున్న క్రమంలో ర్యాపిడ్ ఫీవర్ సర్వే చేపట్టి నట్టు తెలిపారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. వర్షపు, మురు గునీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వాడి పడేసిన కొబ్బరి బోండాలు, టైర్లు, కుండల్లో నీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు పార బోయాలని తెలిపారు. కలుషిత నీరు తాగొద్దని, నిల్వ ఉంచిన ఆహారాన్ని తినవద్దని చెప్పారు. ఆహారాన్ని వేడిగా ఉన్నప్పుడే భుజించాలని, కాచి చల్లార్చిన నీటిని వడపోసి తాగాలని తెలిపారు. మలేరియా, డెంగీ, ఇతర విషజ్వరాల బారిన పడ కుండా ప్రతీ ఒక్కరు దోమతెరలు వినియోగిం చాలని సూచించారు. భోజనానికి ముందు చేతు లను శుభ్రంగా కడుక్కోవాలని, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన వెంటనే సబ్బుతో చేతులను శుభ్రం చేసు కోవాలని కోరారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే స్థానిక ఏఎన్‌ఎంను సంప్రదిం చాలని లేదా పీహెచ్‌సీకి వచ్చి వైద్య పరీక్షలు చేయిం చుకుని చెప్పారు. పీహెచ్‌సీలో రక్త, మూత్ర, మలే రియా, టైఫాయిడ్, డెంగ్యూ, తదితర అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కార్య క్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్‌ఎం సీతారావమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పరీక్షలు చేస్తున్న డాక్టర్ నిఖిల్‌కుమార్, సిబ్బంది

ఐక్యపోరాటాలతోనే ఉద్యోగ అవకాశాలు

ఏటూరునాగారం : ఐక్యపోరాటాలతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించుకోగలమని ఆదివాసీ ఉద్యోగుల సంఘం జేఏసీ కన్వీనర్లు చౌలం వెంకటేష్, మైపతి సంతోష్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో ఐటీడీఏ పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు, నిరుద్యోగులతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేష్, సంతోష్ మాట్లాడారు. ఐటీడీఏలోని 29 శాఖల్లో నూరు శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరిస్తోందని విమర్శించారు. జీఓ నంబర్ 57 ప్రకారం ఐటీడీఏ పరిధిలోని 14 మండలాల్లో సింగిల్ లైన్ అడ్మిస్ట్రేషన్ అమలులో ఉందని చెప్పారు. ఐటీడీఏలోని అన్ని శాఖల్లో ఉద్యోగ ఖాళీలన్నిటినీ స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని, కాంట్రాక్టు ప్రాతిపదికన పని చేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు., రిజర్వేషన్‌లో ఉమ్మడి మద్దతుగా తీర్మాణం చేశామన్నారు. సమావేశంలో నాయకులు ఎట్టి వేణుగోపాల్, వంక నరేష్, పెనుక ప్రభాకర్, అరుణ్, మహేష్, బందాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంతోష్

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

కాటారం: కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజలను మోసం చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి పొలం రాజేందర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ కాటారం మండలం దంతలపల్లిలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. దేశంలో రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలకు హద్దు అదుపు లేకుండా పోతుందని కట్టడి చేయడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దేశంలో కోట్ల మంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్నారని గ్యాస్, బియ్యం ధరలు అమాంతం పెరిగిపోయాయని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో ఆదివాసీ గిరిజనులకు, పోడు రైతులకు 11 లక్షల 50 వేల ఎకరాలకు పోడు పట్టా ఇస్తానని ప్రగల్బాలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం 4 లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. పోడు జాబితాలో చేర్చని గ్రామాలు అనేకం ఉన్నాయని అనేక మంది పోడు రైతులకు అన్యాయం జరుగుతోందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందే పరిష్కరించాలని లేకుంటే పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, ఆకుల లలిత, రాజు, సమ్మయ్య, రమ పాల్గొన్నారు.